# కేసు చేదనలో సీసీ కెమెరాలు కీలకం

- తూప్రాన్ లో కంట్రోల్ కమాండ్ రూమ్
- ఇమాంపూర్ లో 16 సీసీ కెమెరాలు ప్రారంభించి
- దాతలను సన్మానించిన ఎస్పీ శ్రీనివాస రావు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**నేర నియంత్రణలో సీసీ కెమెరాల తోడ్పాటు ఎంతో అవసరం అని ప్రతి ఒక్కరు ప్రజల సర్కిల్ ఏరియాలో ఉన్న వ్యాపారస్తులు,ఇంటి యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టుకుని పోలీసులకు సహకరించాలని ఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు.శనివారం నాడు తూప్రాన్ లో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ప్రారంభం చేసిన ఆయన అనంతరం మండల పరిధిలోని ఇమాంపూర్ లో గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన మొక్కలను నాటి అనంతరం 16 సీసీ కెమెరాలు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ ఏరియాలో ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు తప్పకుండా ఉండాలని సూచించారు.బయట రాష్ట్రాల నుండి కూడా ఎక్కువ ప్రజలు జీవన ఉపాధి కోసం వస్తున్నారు కావున కార్డన్ సెర్చ్ చేసి ప్రజల కోసం నేర నియంత్రణలో బాగంగా తనిఖీలు నిర్వహించి ప్రజలకు ధైర్యం ఇస్తామని అన్నారు.అనంతరం పలువురికి పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్, సిఐ రంగాకృష్ణ, వెంకటరాజా గౌడ్, జాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,ఎస్ఐ లు శివానందం, కానిస్టేబుల్ లు, తూప్రాన్ మండల తాజా మాజీ ఉపసర్పంచ్ అధ్యక్షుడు బక్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ గుర్రం ఎల్లం, బక్క నవీన్ గౌడ్, బక్క స్వామి గౌడ్, శీల యాదగిరి, గంజి స్వామి, జి స్వామి, ఎస్ స్వామి, ఏ స్వామి, పాండు, సత్తాల్, జనార్ధన్, సుధాకర్ గౌడ్, ఎం యాదగిరి, గూడూరు స్వామి, ఏ రమేష్, మన్నే నర్సింగరావు, ఎం యాదగిరి, కిట్టు, దశరథ్, సాయి, ప్రదీప్, వివిధ రకాల పార్టీ నేతలు, గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్ లతో సమానం

## - నేరల పరిశోదనకు , ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు.

**: మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో మరియు ఇమాంపూర్ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాల ప్రారంభోత్స వానికి జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరలను అదుపు చేయవచ్చని, దొంగ తనలను నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒక వేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలను అరికట్టడం జరిగిందని అన్నార్ను జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా పోలిస్ శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న ప్రమాదలకు ముఖ్య కారణం



డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. కావున జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నమాని అందులో బాగంగా ప్రతి రోజు 2 గంటలు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేపడుతున్నారని అన్నారు.అనంతరం తూప్రాన్ పరిధిలో సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న పలువురికి తిరిగి అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సీఐ లు రంగా కృష్ణ, వెంకట రాజా గౌడ్, జాన్ రెడ్డి గా, సందీప్ రెడ్డి,



ఎస్ఐ శివనందం, ఎస్ఐ-2 యాదగిరి,పోలీస్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, తూప్రాన్ మండల తాజా మాజీ ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బక్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఎల్లం, బక్క నవీన్ గౌడ్, బక్క స్వామి గౌడ్, గంజి స్వామి, శీల యాదగిరి, ఎస్ స్వామి, పాండు, ఏ స్వామి, సత్తాల్, జనార్దన్, సుధాకర్ గౌడ్, ఎం యాదగిరి, గూడూరు స్వామి, ఏ రమేష్, మన్నే నర్సింగరావు, ఎం యాదగిరి, కిట్టు, దశరథ్, సాయి, ప్రదీప్,ఇమాంపూర్ గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇమాంపూర్ గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

## - గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటిన ఎస్పి.

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో మరియు ఇమాంపూర్ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరలను అదుపు చేయవచ్చని, దొంగ తనలను నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒక వేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలను అరికట్టడం జరిగిందని అన్నారు ,జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాల లో,పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా పోలిస్ శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న ప్రమాదలకు ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు



నమోదు చేస్తామని అన్నారు. కావున జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నమాని అందులో బాగంగా ప్రతి రోజు 2 గంటలు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేపడుతున్నారని అన్నారు.అనంతరం తూప్రాన్ పరిధిలో సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న పలువురికి తిరిగి అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సీఐ లు రంగా కృష్ణ, వెంకట రాజా గౌడ్, జాన్ రెడ్డి గా, సందీప్ రెడ్డి, ఎస్ఐ శివనందం, ఎస్ఐ-2 యాదగిరి,పోలీస్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ గణే



ష్ రెడ్డి, తూప్రాన్ మండల తాజా మాజీ ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బక్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఎల్లం, బక్క నవీన్ గౌడ్, బక్క స్వామి గౌడ్, గంజి స్వామి, శీల యాదగిరి, ఎస్ స్వామి, పాండు, ఏ స్వామి, సత్తాల్, జనార్దన్, సుధాకర్ గౌడ్, ఎం యాదగిరి, గూడూరు స్వామి, ఏ రమేష్, మన్నే నర్సింగరావు, ఎం యాదగిరి, కిట్టు, దశరథ్, సాయి, ప్రదీ ప్, ఇమాంపూర్ గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తూప్రాన్ గీతా స్కూల్ లో పోలీస్ కళా బృందం అవగాహన కార్యక్రమం




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా పోలీసు కళా బృందం మరియు షి టీంతో సహాకారం తో తూప్రాన్ గీతా స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాకారుడు సురేందర్ ..తన మాట, పాటలతో విద్యార్థులను చైతన్య పరిచారు విద్యార్థుల్లో యుక్త వయసులో వచ్చే వివిధ మార్పులను తెలియజేస్తూ ...చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ



చూపాలని తెలియజేశారు. తూప్రాన్ సబ్ ఇన్స్పెక్టర్ - 2 జ్యోతి మాట్లాడుతూ ...విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. షి టీం సభ్యురాలు గంగమణి మాట్లాడుతూ విద్యార్థినులు తాత్కాలిక ఆకర్షణలకు లోను కాకుండా ఉండాలన్నారు.అమ్మాయిలకు ఏదైనా సమస్య ఉంటే షి టీం నంబరును సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ సిటీ సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర నాయక్, గీతా స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్,వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ లో కెమెరాల పాత్ర కీలకం

## - జిల్లా ఎస్పి -శ్రీనివాస్ రావు

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకం అని జిల్లా ఎస్పి డివి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం తూప్రాన్ మండలం లోని ఇమంపూర్ గ్రామంలో దాతలు గ్రామస్తుల సహకారం తో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలని అదనపు ఎస్పి మహేందర్ తో కలిసి ప్రారంభించారు.అంతకుముందు ఎస్పి కి స్థానిక నాయకులు సత్యనారాయణ గౌడ్,నవీన్ గౌడ్ ల ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వాగతం పలికారు.పాఠశాలలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ మారుతున్న కలానుగుణంగా సాంకేతికత ను ఆధునికరించుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని ప్రపంచ పోటీని తట్టుకుని నేరాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని అన్నారు.జాతీయ రహదారి కి ఇమంపూర్ బైపాస్ గా ఉండడం తో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం తో ప్రమాదాలు జరుతున్నాయి అని ప్రజలు విజ్ఞప్తి



మేరకు భారీ వాహనాలు గ్రామం గుండా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. అంతకుముందు తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కామాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు. గంజాయి,మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల ఎప్పటికప్పుడు నిగా ఉంచనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఎస్పి నరేందర్ గౌడ్,సీఐ లు రంగా కృష్ణ, వెంకటరాజా గౌడ్,జాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,ఎస్ఐ లు



శివానందం,సుభాష్ గౌడ్,యాదగిరి నాయకులు తూప్రాన్ మండల తాజా మాజీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బక్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఎల్లం, బక్క నవీన్ గౌడ్, బక్క స్వామి గౌడ్, గంజి స్వామి, శీల యాదగిరి, జి స్వామి, ఎస్ స్వామి, జి పాండు, ఈ స్వామి, సత్తాల్, జనార్దన్, సుధాకర్ గౌడ్, ఏం యాదగిరి, గూడూరు స్వామి, ఏ రమేష్, మన్నే నర్సింగరావు, ఎం యాదగిరి, కిట్టు, దశరథ్, సాయి, ప్రదీప్ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ మున్సిపాలిటీ ప్రజల సమస్యలపై బీజేపీ మహాధర్నా




**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**అమీన్పూర్ మున్సిపాలిటీ ప్రజల సమస్యలపై బీజేపీ మహాధర్నా శనివారం చేపట్టారు. నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ. మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు గత కొన్నేళ్లుగా తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రభుత్వ అధికారులు, ప్రతినిధులు ఈ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

# జిన్నారం విగ్రహాల కొరకు నిధి సేకరణ



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం గ్రామంలో శివాలయం నిర్మాణం అందరికీ తెలిసిన సంగతే. శివలింగం విగ్రహాల కోసం ప్రతి ఇంటి సభ్యులు, పిల్లల నుండి పెద్దల వరకు కలిసి నిధులు సేకరిస్తున్నారు. భిక్షాటన రూపంలో స్వచ్ఛందంగా సాయపడుతూ, భక్తితో హుండీలో నగదు పెడుతున్నారు. ఇంటికి వచ్చిన వారికి సమర్పణ చేసే అవకాశం కల్పిస్తున్నారు.

# ఎస్పీ బొకే అందజేసిన : డిఎస్పి నరేందర్ గౌడ్



## - అదనపు ఎస్పీకి బొకే అందజేసిన : సిఐ రంగాకృష్ణ.



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకం అని జిల్లా ఎస్పి డివి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం తూప్రాన్ మండలం లోని ఇమంపూర్ గ్రామంలో దాతలు గ్రామస్తుల సహకారం తో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలని అదనపు ఎస్పి మహేందర్ తో కలిసి ప్రారంభించారు.అంతకుముందు ఎస్పి కి స్థానిక నాయకులు సత్యనారాయణ గౌడ్,నవీన్ గౌడ్ ల ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వాగతం పలికారు.పాఠశాలలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ మారుతున్న కలానుగుణంగా సాంకేతికత ను ఆధునికరించుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని ప్రపంచ పోటీని తట్టుకుని నేరాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని అన్నారు.జాతీయ రహదారి కి ఇమంపూర్ బైపాస్ గా ఉండడం తో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం తో ప్రమాదాలు జరుతున్నాయి అని ప్రజలు విజ్ఞప్తి మేరకు భారీ వాహనాలు గ్రామం గుండా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. అంతకుముందు తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కామాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు.గంజాయి,మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల ఎప్పటికప్పుడు నిగా ఉంచనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఎస్పి నరేందర్ గౌడ్,సీఐ లు రంగా కృష్ణ, వెంకటరాజా గౌడ్,జాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,ఎస్ఐ లు శివానందం,సుభాష్ గౌడ్,యాదగిరి నాయకులు తూప్రాన్ మండల తాజా మాజీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బక్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఎల్లం, బక్క నవీన్ గౌడ్, బక్క స్వామి గౌడ్, గంజి స్వామి, శీల యాదగిరి, జి స్వామి, ఎస్ స్వామి, జి పాండు, ఈ స్వామి, సత్తాల్, జనార్ధన్, సుధాకర్ గౌడ్, ఏం యాదగిరి, గూడూరు స్వామి, ఏ రమేష్, మన్నే నర్సింగరావు, ఎం యాదగిరి, కిట్టు, దశరథ్, సాయి, ప్రదీప్ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

